**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,** **విజయవాడ,**

గౌరవ ముఖ్యమంత్రి, **తేది : 09 డిశంబరు, 2022.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం : పోలీసు శాఖలోనున్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని, వయో పరిమితి 35 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాలకు జారీ చేసిన నోటిఫికేషన్ నాలుగు సంవత్సరాలుగా ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర నిరాశను కలిగించింది.

మీరు అధికారంలోకి వస్తే పోలీసు శాఖలో ఏడాదికి 6700 పోస్టులు చొప్పున భర్తీ చేస్తామని వాగ్దానం చేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు ప్రభుత్వ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. కానీ నాలుగు సంవత్సరాలుగా నోటిఫికేషన్లు వెలువడలేదు. దీనికోసం సన్నద్ధమైన వేలాది మంది అభ్యర్థులకు వయో పరిమితి నిబంధన ఇబ్బందిగా మారింది. నోటిఫికేషన్‌లో జాప్యం వల్ల నిరుద్యోగులకు నష్టం జరుగకుండా నివారించాలి. అందువలన అభ్యర్థుల వయోపరిమితి 35 సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నాను.

పోలీసు శాఖలో సుమారు 35 శాతం పోస్టులు ఖాళీలు ఉన్నట్లు చెబుతున్నారు. వీక్లీ ఆఫ్ విధానం వల్ల 10 వేల మంది సిబ్బంది అదనంగా అవసరమవుతారు. కానీ ప్రభుత్వం కేవలం 6100 కానిస్టేబుల్, 411 ఎస్సై పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చింది. ఒక్క లా అండ్ ఆర్డర్‌లోనే కాకుండా ఫైర్, జైలు వార్డెన్ తదితర పోస్టులను కూడా భర్తీ చేస్తే ఎక్కువ మంది సిబ్బంది అవసరమవుతారు. కనుక నాలుగేళ్ళుగా ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ శిక్షణ తీసుకుంటున్న యువతకు న్యాయం చేసేవిధంగా పోలీసు శాఖలోనున్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి